# 'అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి'





అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్

**కర్నూలు(అర్బన్), జూలై 27:** మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని బహుజన సేవా సమితి అధ్యక్షుడు కే.గిడ్డన్న అన్నారు. శనివారం నగరంలోని ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ హైస్కూల్‌లో మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే డా.అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం అబ్దుల్ కలాం జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించడం జరిగింది. వారిని ఆదర్శంగా తీసుకుని బావి భారత పౌరులుగా ఉన్నత స్థానంలో ఎదగడానికి విద్యార్థి దశలోనే విద్యాసక్తితో చదువుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు టి.శారదమ్మ, పి.శివప్రసాద్, ఎస్.కర్ణ, సి.నరసింహ, దినేష్, భాస్కర్, ఇబ్రాయిల్, అబిషేక్ పాల్గొన్నారు.

**కర్నూలు(ఎడ్యుకేషన్):** భారతదేశపు మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగస్వామి నాయక్ అన్నారు. శనివారం అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ క్షిపణి అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించిన గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసన్న కుమార్, రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, సోమేష్, ఉల్గోజి రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కర్నూలు(రాజ్‌విహార్ సర్కిల్):** శాస్త్ర, సాంకేతిక రంగంలో దేశాన్ని ప్రపంచ చిత్రపటంలో ఉన్నత స్థానంలో నిలబెట్టిన నిస్వార్థ సేవకుడు అబ్దుల్ కలాం అని లయన్ డాక్టర్ రాయ పాటి శ్రీనివాస్ కొని యాడారు. శనివారం నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం వర్ధంతి నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ యువత అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

24/07/2024.



# ఘనంగా బాలగంగాధర్ తిలక్ జయంతి





బాలగంగాధర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్, వృద్ధులకు స్వీట్లు అందజేస్తున్న కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకుడు

**కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 23:** బీ.క్యాంపులోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళశాలలో ప్రిన్సిపాల్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు బాలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా బాల గంగాధర్ తిలక్ స్థాపిం చిన కేసరి పత్రిక ద్వారా ప్రజల్లో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపారని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రామకృష్ణ, విజ యశేఖర్, మల్లికార్జున, కృష్ణమోహన్, సోమేష్, ఉల్లోజీరావు, చిన్న మల్లేశ్వరుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కర్నూలు(కల్చరల్):** స్వాతంత్ర్య సమరయోధులు బాలగంగాదర తిలక్, చంద్రశేఖర ఆజాద్ జయంతిని మంగళవారం అశోక్‌నగర్‌లోని వృద్ధుల ఆవాస కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని కేవీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడు జీబీ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తిలక్, చంద్రశేఖర ఆజాద్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు ప్రకాశ్, రమేష్, వెంకటేశ్వర్లు, సామా జిక సేవకుడు గోవిందరావు పాల్గొన్నారు.

చాటిన క్రీడాకారులు ఆదే స్ఫూర్తితో జాతీయ కంగా అభినందించారు.

# ఘనంగా బాల గంగాధర తిలక్ జయంతి

కర్నూలు కల్చరల్: స్థానిక బి.క్యాంప్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం బాల గంగాధర్ తిలక్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి, అధ్యాపకులు బాల గంగాధర్ తిలక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. భారతదేశంలో బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా బాలగంగాధర్ తిలక్ స్థాపించిన 'కేసరి' పత్రిక ద్వారా ప్రజల్లో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని కలిగించారన్నారు. ప్రజాభిమానాన్ని పొంది 'లోకమాన్య' తిలక్‌గా పేరుగాంచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో



బాల గంగాధర్ తిలక్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

కళాశాల లెక్చరర్లు రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, కృష్ణమోహన్, సోమేష్, ఉల్గొజి రావు, చిన్నమల్లేశ్వరుడు తదిరులు పాల్గొన్నారు.

15/07/2024.

...దవత, గురుద్రుణుల, ప్రైవేటు నిర్మాణం, సంకేతాల ...
...రించాలని, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలను పెంచాలని కోరారు.
...ంట టీడీపీ నాయకులు మాన్విదేవేంద్రప్ప, రామకృష్ణ ఉన్నారు.

## ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 15: బీ క్యాంపు ఒకేషనల్ క...
...న్సిపాల్ నాగస్వామి నాయక్‌కు ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ ...
...యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఎస్టాబ్లిషింగ్ ఏషియా ఇంట...
... కల్చర్ అనే అంశంపై అంతర్జాతీయ సెమినార్‌లో పాల్గొని ప్రస...
...దుకు నీతి అయోగ్ ద్వారా హైదరాబాదులోని తెలంగాణ సాం...
...స్‌లో ప్రిన్సిపాల్ నాగస్వామినాయక్‌కు డాక్టరేట్‌ను ప్రదానం ...
...గ స్వామి నాయక్‌ను అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

16/07/2024

బుధవారం 17 జూలై 2024 ఆంధ్రజ్యోతి కర్నూలు జిల్లా వార్తలు

## ఉచిత నోటు పుస్తకాల పంపిణీ

కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 16: బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేసినట్లు ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ తెలిపారు. అలాగే త్వరలో పాఠ్య పుస్తకాలు కూడా రాబోతు న్నాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జీబీ ఇమ్మానియేల్‌కు టాగోర్ స్మారక అవార్డు

21/06/2024

World Youga Day.

6 కర్నూలు

● స్థానిక బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో పిన్సిపాల్ నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించుకుని యోగాసనాలపై అవ గాహన కల్పించారు. ముఖ్య అతిథిగా యోగా గురూజి అమర్రేష్ హాజరై ప్రసంగించారు.

# ఇంటర్ విద్యే కీలకం: డీఎస్పీ



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న డీఎస్పీ

**కర్నూలు(ఎడ్యుకేషన్), జూలై 26:** విద్యార్థుల జీవితంలో ఇంటర్ విద్యనే కీలకమని కర్నూలు డీఎస్పీ మహబూబ్ బాషా అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఉచి తంగా సరఫరా చేసిన నోట్స్, బ్యాగులు, పుస్తకాలను డీఎస్పీ మహ బూబ్ బాషా, డీవీఈవో పరమేశ్వరరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఒకేషనల్, బీ.క్యాంపు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు నాగస్వామి నాయక్, షీలా సౌజన్య, అధ్యాపకులు ప్రసన్నకుమార్, పద్మావతి, విజయశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

02/08/2024

# ఘనంగా పింగళి



పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ఎస్.నాగస్వా

కర్నూలు(ఎడ్యుకేషన్), ఆగస్టు 2: బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వ ర్యంలో శుక్రవారం జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. కళాశాల సిబ్బంది పింగళి వెంకయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. లెక్చరర్లు రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జు న, సోమేష్, చిన్న మల్లేశ్వరుడు, ఉల్గోజిరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్నూలు(కల్చరల్): తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు పింగళి వెంకయ్య అని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళా ఐక్యవేదిక నగర అధ్యక్షు

11/08/2024



## ప్రిన్సిపాల్‌కు రాజీవ్ గాంధీ లెజెండరీ అవార్డు



అవార్డును అందుకుంటున్న ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్

కర్నూలు(ఎడ్యుకేషన్), అగస్టు 10: బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ రాజీవ్ గాంధీ లెజెండరీ అవార్డును అందుకున్నారు. అభిలాష హెల్పిం గ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదు రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజమ్మ చేతుల మీదుగా నాగస్వామి అవార్డులు అందు కొన్నారు. ఉత్తమ సేవలు అందించినందుకు ఈ ఏడాది ప్రిన్సి పాల్‌కు అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముక్తల్ ఎమ్మెల్యే వీ.శ్రీహరి, సంస్థ ప్రతినిధులు, కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్‌ను అభినందించారు.

## ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు అవార్డు



అవార్డును అందుకుంటున్న ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్

కర్నూలు సిటీ: తనకు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ రాజీవ్ గాంధీ లెజండరీ అవార్డును ప్రదానం చేసిందని బిక్యాంపులోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నాగస్వామి నాయక్ తెలిపారు. శనివారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన రాజీవ్ గాంధీ జయంతి సభలో మక్తల్ ఎమ్మెల్యే వి.శ్రీహరి, సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ఎస్ సరోజమ్మ చేతుల మీదుగా తాను అవార్డు అందుకున్నానన్నారు.

19/08/2024



కర్నూలు

కర్నూలు ● కోడుమూరు ● పాణ్యం

## ఒకేషనల్ కళాశాలలో నేతాజీ వర్ధంతి



నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్

**కర్నూలు(ఎడ్యుకేషన్), ఆగస్టు 18:** స్థానిక బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని ఆదివారం ప్రిన్సిపాల్ డా.ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మల్లికార్జున, ఉల్గోజిరావు, చిన్న మల్లేశ్వరుడు పాల్గొన్నారు.

## నేడు సంస్కృత బాషా దినో

22/08/2024

# నిందితులను కఠినంగా శిక్షించాలి

కర్నూలు బి.క్యాంపు, వైద్యాలయం, న్యూస్‌టుడే: కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా కర్నూలు నగరంలో బుధవారం ఏఐడీఎస్‌వో, ఏఐఎంఎస్ఎస్, ఏఐడీవైవో సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. డాక్టర్స్ కాలనీ నుంచి నర్సింగ్ విద్యార్థినులు ర్యాలీగా వచ్చి వైద్యులు చేస్తున్న రిలే దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఏఐడీఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు హరీశ్‌కుమార్ మాట్లాడుతూ.. హత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. కలెక్టరేట్ వద్ద సీఐటీయూ నాయకులు డాక్టర్లకు మద్దతుగా ధర్నా చేపట్టారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో సాయంత్రం కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు రాధాకృష్ణ, అంజిబాబు పాల్గొన్నారు.



నర్సింగ్ కళాశాల విద్యార్థినుల ర్యాలీ

Rally has Starting from GVJC, B.Cam
with Dr. S. Nagaswamy Naik
PRINCIPAL.

19/08/2024

# ఘనంగా ప్రకాశం పంతులు జయంతి



బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీవీఈవో పరమేశ్వరరెడ్డి, జిల్లా పరిషత్‌లో నివాళులర్పిస్తున్న జడ్పీ సీఈవో, ఆర్‌యూలో నివాళులర్పిస్తున్న వీసీ

**కర్నూలు(ఎడ్యుకేషన్), ఆగస్టు 23:** బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతుల జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి డీవీఈవో పరమేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్, రిటైర్డు ప్రిన్సిపాల్ కొట్టె చెన్నయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా ప్రకాశం పంతులు చేసిన సేవలను గుర్తించి ఒంగోలు జిల్లాను ప్రకాశం జిల్లాగా మార్చారన్నారు. అధ్యాపకులు ప్రసన్న కుమార్, రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, సోమేష్, పార్థసారథి, పటేల్, చిన్నమల్లేశ్వరుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కర్నూలు(న్యూసిటీ):** ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీ సీఈఓ నాసరారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని జడ్పీ మినీ సమావేశభవంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఈఓ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం సేవలు అభినందనీయమన్నారు. పరిపాలన అధికారులు సి. మురళీమోహన్‌రెడ్డి, జితేంద్ర, బసవశేఖర్, సౌభాగ్యలక్ష్మి, గాయత్రి పాల్గొన్నారు.

**కర్నూలు(అర్బన్):** స్వాతంత్ర పోరాటంలో బ్రిటీష్ వారి తుపాకీ గుళ్లను ఎదురించిన ధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులని డీసీసీ అధ్యక్షుడు కే.బాబు రావు అన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్‌బాబు, షేక్ జిలాని, అనంత రత్నం మాదిగ, బి.బతుకన్న, బజారన్న పాల్గొన్నారు.

● తెలుగు జాతి గర్వించదగ్గ ఆణిముత్యం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్ అన్నారు. శుక్రవారం రాయలసీమ యూనివర్సిటీలోని సెనేట్ హాలులో టంగుటూరి ప్రకాశం పం తులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆర్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, ఎన్.నరసింహులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

30/08/2024.



# చెట్లను కాపాడుకోవాలి: ఎమ్మెల్యే గౌరు చరిత

**కర్నూలు(అర్బన్), ఆగస్టు 30:** చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శుక్రవారం రాయలసీమ యూనివర్సిటీలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం జిల్లా అటవీశాఖ అధికారి పి.శ్యామల, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు కె. వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిచామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిప్రసాదరెడ్డి, డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ పీవీ సుందరానంద పుచ్చా, నాగరాజు, రాజశేఖర్, అర్షద్, రాంబాబు పాల్గొన్నారు.

● ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ వీవీఎస్ కుమార్ మొక్కలను నాటారు. డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, డీవీఈవో పరమేశ్వరరెడ్డి, కేవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లాలప్ప, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ శివరాం గౌడ్, శ్వేతారెడ్డి, ప్రభు చరణ్, రేష్మ, రాధా రమణి పాల్గొన్నారు.

**కర్నూలు(ఎడ్యుకేషన్):** కేవీఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ జి.లాలెప్ప ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.రేష్మా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీవీఈవో వై.పరమేశ్వరరెడ్డి, డీఎస్పీ ఎస్.మహబూబ్ బాషా పాల్గొని కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరిత

● బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

**గూడూరు:** నగర పంచాయతీ పరిధిలోని కర్నూలు రహదారిలో నగర పంచాయతీ చైర్మన్ జె వెంకటేశ్వర్లు మొక్కలు నాటారు. మున్సిపల్ ఇంజనీర్ సీవీఆర్ వైష్ణవి, సిబ్బంది పాల్గొన్నారు.

**సి.బెళగల్:** గురుకుల పాఠశాలలో ఎంపీడీవో రాముడు శుక్రవారం మొక్కలు నాటారు. ఏపీవో లక్ష్మన్న, ప్రిన్సిపాల్ బలరాముడు, వైస్ ప్రిన్సిపాల్ విజేయుడు, చింతలయ్య, దాసు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

31/08/2024

# మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత



మొక్కను అందజేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామినాయక్

కర్నూలు సిటీ: ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా ఒక మొక్కను నాటి సంరక్షిస్తే వాతావరణంలో ఆక్సిజన్ స్థాయి పెరిగి ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ప్రభుత్వ వొకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామినాయక్ అన్నారు. శుక్రవారం ఆ కాలేజీలో జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేక కార్యక్రమాల సందర్భంగా మొక్కలు నాటాలని, ఆ మొక్క భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తుందన్నారు. స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను కోట్లు ఖర్చు పెట్టినా తీసుకోలేమన్నారు. కాలేజీ అధ్యాపకుల చేతను మొక్కలు అందించి నాటించారు. కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కను నాటి నీరు పోస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యుడు విక్రమసింహారెడ్డి

కర్నూలు (టౌన్): ప్రకృతిలో భాగమైన చెట్లను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని నగరపాలక స్టాండింగ్ కమిటీ సభ్యులు, 40వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ విక్రమ సింహారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వెంకటరమణ కాలనీ కొత్త బ్రిడ్జి వద్ద ఆయన మొక్కలు నాటారు.గతంలో దిబ్బగా ఉన్న ఈ ప్రాంతా న్ని ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా క్లీన్ చేయించిన ఆయన మాట్లాడుతూ.. వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ప్రతి ఏరియాలో క్లీన్ అండ్ గ్రీన్ పాటిస్తున్నామన్నారు.చెట్లు ప్రగతికి మెట్లు అన్ననానుడిని నిజం చేయాలన్నారు. జీవరాశులన్నీ చెట్ల మీద ఆధారపడి జీవిస్తున్నాయని వివరించారు. మొక్కలను నాటడంతో పాటు సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు.సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న బెటాలియన్ డీఎస్పీ మహబూబ్ బాషా, డీవీఈఓ పరమేశ్వరరెడ్డి

## కేవీఆర్‌లో వన మహోత్సవం

కర్నూలు సిటీ: స్థానిక కేవీఆర్ మహిళా డిగ్రీ కాలేజీలో వన మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ డీఎస్పీ మహబూబ్ బాషా, ఇంటర్మీడియెట్ బోర్డు డీవీఈఓ పరమేశ్వరరెడ్డి పాల్గొని జూనియర్, డిగ్రీ కాలేజీల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలన్నారు. నాటిని ప్రతి మొక్కను సంరక్షిస్తే అవి మనల్ని ఆరోగ్యవంతులుగా ఉంచేందుకు స్వచ్ఛమైన అక్సిజన్‌ను అందిస్తాయన్నారు. డిగ్రీ, జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లు డాక్టర్ వి.వి.ఎస్ కుమార్, లాలెప్ప, లయన్స్ క్లబ్ చైర్మన్ శివరాం గౌడ్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

05/09/2024.

ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో ఉపాధ్యాయ దినోత్సవం: కర్నూలు లోని బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో గురువారం నాడు ప్రిన్సిపల్ డాక్టర్ యస్.నాగస్వామి నాయక్ , రిటైర్డ్ ప్రిన్సిపల్స్ కె.జి. శ్రీరాములు , కొట్టె చెన్నయ్య, రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ బి.వి.మాధవరావు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది "ఉపాధ్యాయ దినోత్సవం " పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వృత్తి విద్యా అధికారి వై. పరమేశ్వర రెడ్డి ప్రసంగిస్తూ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతిగా, ఉప రాష్ట్రపతి గా దేశానికి సేవలందించిన మహోన్నత వ్యక్తి సర్వే పల్లి రాధాకృష్ణన్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్స్ పల్ ప్రసంగిస్తూ రాధాకృష్ణన్ గొప్ప విద్యావేత్త,తత్వవేత్త,సామాజిక వేత్త అని పేర్కొన్నారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ కె.జి. శ్రీరాములు మాట్లాడుతూ విద్యా రంగానికి సర్వేపల్లి అందించిన సేవలను కొనియాడారు. భారత రత్న అవార్డు పొందిన సర్వేపల్లి రాధాకృష్ణన్ మహోన్నత వ్యక్తి అని రిటైర్డ్ లెక్చరర్ బి.వి. మాధవరావు పేర్కొన్నారు. కార్యక్రమం లో అధ్యాపకులు ప్రసన్న కుమార్, వాణి ప్రసన్న, మల్లికార్జున, రామకృష్ణ, విజయశేఖర్, క్రిష్ణ మోహన్, నాగ మోహన్, సోమేష్,జబీన్ అక్తర్, లక్ష్మి , పార్థసారథి పటేల్, సుజాత, గిరిజారాణి, చిన్న మల్లేశ్వరుడు, ఉల్గోజి రావు మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



06/09/2024

గేమ్స్ జిల్లా కార్యదర్శి హర్షవర్ధన్, డివిఎస్‌డివో భు[illegible], న్యాయవాది శ్రీధర్ రెడ్డి, ఒలంపిక్ సంఘం రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నైపుణ్యాలపై అవగాహన

**కర్నూలు(ఎడ్యుకేషన్), సెప్టెంబరు 6:** బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ ఎస్.నాగ స్వామి నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలు, శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏపీఎస్ఎస్ డీసీ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూలకు హాజరైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

11/09/2024

# ఆలోచిస్తే ప్రతి సమస్యకూ పరిష్కారం

**కర్నూలు(హాస్పిటల్):** ప్రతి సమస్యకూ ఒక
పరిష్కారం ఉంటుందని, ఒత్తిడికి లోనై ఆత్మహ
త్యలు చేసుకోవడం సరికాదని కర్నూలు మెడికల్
కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ, ప్రభుత్వ
సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్ర
భాకర్‌రెడ్డి చెప్పారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ
దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం
కర్నూలు మెడికల్ కాలేజీలోని సైకియాట్రి విభాగం
ఆధ్వర్యంలో సదరు విభాగాధిపతి డాక్టర్ నాగేశ్వర
రావు అధ్యక్షతన కళాశాలలోని నూతన సీఎల్‌జీలో
అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు
మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడికి గురైనప్పుడు
కొంత సమయం తీసుకోవాలని, ఇందుకు సైకి
యాట్రి విభాగం ఎల్లవేళలా సహకారం అందిస్తుం
దన్నారు. మానసిక వైద్య విభాగాధిపతి డాక్టర్ నాగే
శ్వరరావు మాట్లాడుతూ ఒత్తిడిని ఎదుర్కొనేందుకు
అనేక మార్గాలు ఉన్నాయని, రోజువారి జీవితంలో
మెడిటేషన్, యోగా భాగంగా చేసుకోవాలని
సూచించారు. సదస్సులో ఆత్మహత్యల నివారణకు
నాటికలు, రీల్స్‌ను నర్సింగ్ విద్యార్థులు ప్రదర్శిం
చారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుకదేవి, హెచ్‌ఓడీ
మంజులాదేవి, సైకాలజిస్టు చంద్రశేఖర్, మానసిక



సదస్సులో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ, సూపరింటెండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి తదితరులు


● సమస్యలతో ఒత్తిడికి లోనై తొందరపాటు
నిర్ణయాలు తీసుకోవడం పరిష్కారం కాదని
కర్నూలు మెడికల్ కాలేజి కమ్యూనిటీ మెడిసిన్
హెచ్‌ఓడీ డాక్టర్ సుధాకుమారి చెప్పారు.
కమ్యూనిటి విభాగం మూడవ సెమిస్టర్ విద్యార్థు
లకు ఆత్మహత్యల నివారణపై అవగాహన
కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ
విద్యార్థులు ఒత్తిడికి గురైనప్పుడు ఒంటరిగా ఉం
డకూడదని, లైఫ్‌స్టైల్ మేనేజ్‌మెంట్, యోగా,
మెడిటేషన్, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొ
నడం ద్వారా ఒత్తిడి జయించవచ్చని చెప్పారు.
డాక్టర్లు రవినాయక్ ప్రవీణ, పుష్పలత
తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు సిటీ:** బిక్యాంవులోని ప్రభుత్వ వొకేషనల్
జూనియర్ కాలేజీలో.. ఆత్మహత్య ధోరణి, నివా
రణపై అంతర్జాతీయ ఓమౌజయా యువ చైతన్య
సమాఖ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
ఏర్పాటు చేశారు. ప్రముఖ మానసిక వైద్యులు
డాక్టర్ రమేష్‌బాబు పాల్గొని ప్రసంగించారు. ఇటీ
వల యువత చిన్న కారణాలకే ఆత్మహత్య చేసుకుం
టున్నారని, సమస్యలు ఉంటే కుటుంబ సభ్యులతో
కానీ, స్నేహితులతో చర్చించి పరిష్కరించుకో
వాలన్నారు. ప్రిన్సిపాల్ ఎస్.రంగస్వామి నాయక్
మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు ఆత్మహ
త్యల నివారణపై వ్యాసరచన పోటీలు నిర్వహిం
చారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

కర్నూలు(ఎడ్యుకేషన్), సెప్టెంబరు 14: యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని అచ్యుతానంద స్వామి అన్నారు. స్వామి వివేకానంద 158 జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వివేకానంద స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్యుతానంద స్వామి, డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ లక్ష్య సాధనకు యువత నిరంతరం శ్రమించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్, సుధాకర్, అధ్యాపకులు రామకృష్ణ, లోకేశ్, మల్లికార్జున, సోమేష్, పార్థసారధి పటేల్, చిన్న మల్లేశ్వరుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో ఇంజినీర్స్ డే వేడుకలు: 15-09-2024 తేదీ ఆదివారం నాడు కర్నూలు లోని బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపల్ డాక్టర్ యస్.నాగస్వామి నాయక్ మరియు కళాశాల లెక్చరర్స్ "ఇంజినీర్స్ డే " పురస్కరించుకుని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ భారత దేశ మొదటి సివిల్ ఇంజనీర్ గా దేశానికి విశేషమైన సేవలందించి భారత రత్న అవార్డు పొందిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. కార్యక్రమం లో అధ్యాపకులు రామకృష్ణ, క్రిష్ణ మోహన్, సోమేష్ , పార్థసారథి పటేల్, చిన్న మల్లేశ్వరుడు మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



వొకేషనల్ కళాశాల విద్యార్థుల స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ :--- స్థానిక బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పర్యావరణ,అటవీ , వాతావరణ మార్పుల శాఖ పిలుపు మేరకు స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ కళాశాల నుండి ప్రారంభమై కలెక్టర్ కార్యాలయం మీదుగా రాజవిహార్ కూడలి వరకు నిర్వహించారు. దేశ వ్యాప్తంగా పౌరులలో పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ప్రిన్సి పల్ పేర్కొన్నారు.వొకేషనల్ కళాశాల లో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం:--- స్థానిక బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు "జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం " నిర్వహించారు. బాల బాలికల కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్త హీనత వల్ల నీరసంగా ఉంటారని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మి దేవి పేర్కొన్నారు. నులిపురుగుల నిర్మూలన నిమిత్తం నాలుగు వందల మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమం లో హెల్త్ సెక్రటరీ శాంత కుమారి , స్వప్న , కళాశాల లెక్చరర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



18/09/2024



# పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం: డీపీవో

**ఓర్వకల్లు, సెప్టెంబరు 17:** పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యమని డీపీవో నాగరాజు నాయుడు, ఎంపీడీవో శివనాగప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఓర్వకల్లులో ఈవోఆర్‌డీ సుబ్బరాయుడు, నన్నూరు గ్రామంలో ఎంపీడీవో శివనాగప్రసాద్, హుశేనాపురంలో సర్పంచ్ చంద్ర గోవర్ధనమ్మ, గుట్టపాడులో సర్పంచ్ మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ తిప్పన్న, సర్పంచ్ బ్రహ్మయ్య, నాయకుడు విజయుడు పాల్గొన్నారు.

**కల్లూరు:** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని కర్నూలు డీఎల్‌డీఓ బాలకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు మండలం ఉలిందకొండలో ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ నాయకులు ఈవీ.రమణ. రంగస్వామిరెడ్డి హాజరయ్యారు. అనంతరం జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎల్‌డీఓ మాట్లాడారు.

**కర్నూలు(ఎడ్యుకేషన్):** బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని విద్యార్థులు నిర్వహించారు. కళాశాల నుంచి ర్యాలీ ప్రారంభమై కలెక్టరేట్ మీదుగా రాజ్‌విహార్ కూడలి వరకు నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ శాంతకుమారి, స్వప్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

**గూడూరు:** స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర పంచాయతీ చైర్మన్ జె వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి కమిషనర్ రవికుమార్ అన్నారు. మంగళవారం గూడూరు నగర పంచాయతీ పరిధిలో స్వచ్ఛతా హి సేవలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్‌లో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో ఏఈ నరసింహులు, మెప్మా టీఎంసీ సూర్యనారాయణ, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.







ఉలిందకొండలో చీపురుతో పరిసరాలను శుభ్రం చేస్తున్న డీఎల్‌డీఓ, ఓర్వకల్లు, సి. బెళగల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు


25/09/2024

సూచించారు. ఎంపిఈవోలు వెంకటేశ్, సిద్దు, ఈశ్వర్, రైతులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథం అలవర్చుకోవాలి

**కర్నూలు(ఎడ్యుకేషన్), సెప్టెంబరు 24:** విద్యార్థులు చదువుతోపాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్.నాగస్వామి నాయక్ అన్నారు. బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డు ఇంగ్లీషు లెక్చరర్ హుస్సేన్ పీరన్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ సమాజానికి తమ వంతు సేవ చేయాలన్నారు. అధ్యాపకులు రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, సోమేష్, ఉల్గోజిరావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే సేవా దృక్పథం అలవరచుకోవాలి : స్థానిక బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో మంగళవారం నాడు ప్రిన్సిపల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్ అధ్యక్షతన N S S దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మానవ సేవే మాధవ సేవ అని విద్యార్థులు చదువు తో పాటు, విద్యార్థి దశ నుండే సేవా దృక్పథం అలవరచుకోవాలి అని ప్రిన్సి పల్ పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఇంగ్లీష్ లెక్చరర్ హుస్సేన్ పీరన్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ సేవా భావంతో సమాజానికి తమ వంతు కృషిచేసి , మహనీయుల బాటలో నడవాలని పేర్కొన్నా రు. కార్యక్రమం లో కళాశాల లెక్చరర్స్ రామకృష్ణ, విజయశేఖర్ , మల్లికార్జున, సోమేష్, ఉల్గోజి రావు మరియు NSS వాలంటీర్లు పాల్గొన్నారు.







24/09/2024

PRINCIPAL
Govt. Vocational Jr. College
KURNOOL

26/09/2024

## ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు పురస్కారం



లండన్ బుక్ ఆఫ్ రికార్డుతో ప్రిన్సిపాల్ నాగస్వామినాయక్

**కర్నూలు(ఎడ్యుకేషన్), సెప్టెంబరు 26:** కర్నూలు బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయ క్‌కు లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు పురస్కారం లభించింది. నాగ స్వామి నాయక్ విద్యారంగానికి చేస్తున్న ఉత్తమ సేవలకు గుర్తింపుగా పురస్కారాన్ని ఈ నెల 25న మెయిల్ ద్వారా ప్రిన్సిపాల్‌కు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆర్‌జేడీ రవినాయక్, డీవీఈవో పరమేశ్వర్ రెడ్డి, ఆర్ఐవో ఎస్‌వీఎస్ గురువయ్యశెట్టి, కర్నూలు జిల్లా ప్రిన్సిపాల్స్ అసోసియేషన్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్ల అసోసియేషన్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ప్రిన్సిపాల్‌ను అభినందించారు.

## జిల్లా స్థాయి యువజనోత్సవం, సాంస్కృతిక పోటీలు

**కర్నూలు(స్పోర్ట్స్), సెప్టెంబరు 26:** జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్కూరు ఆధ్వర్యంలో గురువారం స్థానిక సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవం, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ వీవీఎస్ కుమార్, పి.దీప్తి, సెట్కూరు సీఈవో పీవీ రమణ, రిటైర్డ్ సీఈవో పి.సోమశి వారెడ్డి, ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్, డా.ఎం. ఫామీదా బేగం, డా.ఎం.హరికిషన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జానపద నృత్యాలు, గీతాలాపలనలు, చిత్ర లేఖనం, పోయేట్రీ, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ కింద ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో దాదాపు 52 ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొని పలు ఆవిష్కరణలు ప్రదర్శించారు. అనంతరం విజేతలకు అతిథులు ప్రశం సాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.



విజేతలతో అతిథులు

30/09/2024.

ప్రశ్నించే విద్యార్థులపై విద్యార్థులను వేధింపులకు గురి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకేషనల్ కళాశాల అధ్యాపకులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు

కర్నూలు(ఎడ్యుకేషన్), సెప్టెంబరు 30: కర్నూలు బీ.క్యాంపు ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేష
నల్ అవార్డు వరించింది. స్ఫూర్తి సర్వీసెస్ ఫౌండర్ సొసైటీ ఆధ్వర్యంలో రెండు
రోజుల క్రితం హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగిన
కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్‌తో పాటు ఆరు మంది
అధ్యాపకులను అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. కళాశాలకు
చెందిన 7 మంది అధ్యాపకులు ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్‌తో పాటు అధ్యా
పకులు రామకృష్ణ, విజయశేఖర్, జబీన్ అక్తర్, సోమేష్, సుజాత, గిరిజారాణి,
చిన్న మల్లేశ్వరుడు విద్యారంగంలో చేసిన ఉత్తమ సేవల గుర్తింపుకు గాను
డా.సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు అందించారు. ఈ సందర్భంగా సోమ
వారం స్థానిక కళాశాలలో అవార్డుకు ఎంపికైన వారిని కళాశాల అధ్యాపకులు,
బోధనేతర సిబ్బంది వారిని సన్మానించి అభినందనలు తెలిపారు.

02-10-2024.

➡ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో జంగిన వేడుకల్లో ప్రిన్సిపల్ డా.ఎస్.నాగస్వామి నాయక్ పాల్గొని గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

➡ మైపర్‌లో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జే.రవికుమార్ రెడ్డి, వై ప్రిన్సిపాల్ సురేష్, అకడమిక్ డీన్ డాక్టర్ .రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

02-10-2024

● బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రిన్సిపాల్ డా.ఎస్. నాగస్వామి నాయక్, అధ్యాపకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ప్రసన్న కుమార్, మల్లికార్జున, రామకృష్ణ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఉన్న గాంధీ విగ్రహానికి జిల్లా కురువ సంఘం ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి, జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

15/10/2024

# కర్నూలు

• కర్నూలు • పాణ్యం

మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం సేవలు ఎనలేనివి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: దేశానికి అబ్దుల్ కలాం అందించిన సేవలు ఎనలేనివని సహాయ గ్రంథాలయ అధికారి గోవింద రెడ్డి అన్నారు. నగరంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక గ్రంథాలయాధికారి బాషా, రికార్డు అసిస్టెంట్ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఒకేషనల్ జూనియర్ కళాశాలలో కలాం చిత్రపటానికి నివాళి

● కర్నూలు బి.క్యాంపులో ఉన్న ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు.

## అబ్దుల్ కలాం జీవితం ఆదర్శప్రాయం

**కర్నూలు(ఎడ్యుకేషన్), అక్టోబరు 15:** అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శమని ప్రిన్సిపాల్ ఎస్.నాగస్వామి నాయక్, జిల్లా వృత్తి విద్యాధికారి వై.పరమేశ్వరరెడ్డి, ఏజీఎంవో నాయకల్లు సుంకన్న అన్నారు. మంగళ వారం బీ క్యాంపు ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసన్నకుమార్, మల్లికార్జున, రామకృష్ణ, విజయశేఖర్, సోమేష్, చిన్న మల్లేశ్వరుడు, ఉల్లోజీరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కర్నూలు కల్చరల్:** బారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం భారత జాతికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు వజ్రాల గోవిందరెడ్డి, టెక్నికల్ లైబ్రేరియన్ ఎస్ బాషా, ఉద్యోగులు ఈశ్వరమ్మ, మగ్బుల్‌బాషా, సువర్ణమ్మ పాల్గొన్నారు.

JOYTHI

# ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం





**పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లెక్చరర్లు, పీబీవీ సుబ్బయ్య**

**కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి):** బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కళాశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డి.మల్లికార్జునరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు రామకృష్ణ, విజయశేఖర్, సోమేష్, లక్ష్మి, ఉల్గోజి రావు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మాధవీనగర్ రవీంద్ర ఇంగ్లీషు మీడియం స్కూల్, రెవెన్యూ కాలనీలోని రవీంద్ర టాలెంట్ స్కూల్‌లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కరస్పాండెంట్ పీబీవీ సుబ్బయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ శారదదేవి, కోఆర్డినేటర్ అక్తర్‌బేగం పాల్గొన్నారు.

# కర్నూలు

• కర్నూలు • ప్రాంతం

## గుంతలు లేని రహదారులే లక్ష్యం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గుంతలు లేని రహదారులు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని శనివారం నంద్యాల చెక్‌పోస్టు మెయిన్ రోడ్డులో ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో రహదారులు అధ్వానంగా ఉండేవని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు.

# వృత్తి విద్య.. ఉపాధికి బాట

• ఒకేషనల్ కళాశాలలో ప్రత్యేక తరగతులు



డిజైనింగ్ చేసిన వస్తువులతో విద్యార్థినులు

నేటి సమాజంలో ప్రతిఒక్కరూ జీవితంలో త్వరగా స్థిరపడాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. పలువురు వృత్తి విద్య కోర్సుల వైపు మొగ్గు చూపుతున్నారు. కర్నూలు బి.క్యాంపులోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు అందుబాటులో ఉంది. దీనికి ప్రత్యేక ఆదరణ లభిస్తోంది. ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు పూర్తి చేసుకున్న పలువురు విద్యార్థినులు చిన్న వయస్సులోనే వ్యాపారాలు ప్రారంభించి కుటుంబానికి అండగా ఉంటున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు విద్య

### పలు అంశాలపై శిక్షణ

ఫ్యాషన్ డిజైన్‌తోపాటు అల్లికలు, కుట్టులో శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగస్వామినాయక్ తెలిపారు. ఏటా సుమారు 50 మంది విద్యార్థినులు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులో ప్రవేశాలు పొందుతున్నారు. ఫ్యాషన్ డిజైనింగ్‌లో ప్రావీణ్యం ఉన్న ఇద్దరు అధ్యాపకులు వీరికి బోధన చేస్తున్నారు. పాఠాలు బోధించడంతో పాటు ప్రయోగాలు చేయిస్తున్నారు. ఫలితంగా విద్యార్థినులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతోంది. ఈ కళాశాలలో ఉన్న వివిధ ఒకేషనల్ కోర్సుల్లో సుమారు 560 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

### ఫ్యాషన్ డిజైనంటే ఇష్టం – హరిత, రేణుక, రెండో ఏడాది



చిన్నప్పటి నుంచే ఫ్యాషన్ డిజైనింగ్ అంటే ఇష్టం. ఇందులో భాగంగా నగరంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో కోర్సు తీసుకున్నా. దుస్తులకు ఎలాంటి డిజైన్లు చేయాలన్న అంశాలపై అధ్యాపకులు బోధిస్తున్నారు. పలు అంశాలను సులువుగా నేర్పిస్తున్నారు. మొదటి ఏడాది ప్రారంభంలో కొద్దిగా భయంగా ఉండేది. ఆ తర్వాత అలవాటైపోయింది. నిత్యం తరగతులకు హాజరు కావడంతో డిజైనింగ్ చేయడం సులువుగా నేర్చుకున్నాం.

### అల్లికలపై దృష్టి పెట్టా – శైలజ, రెండో ఏడాది



నేను పాఠశాలకు వెళ్లే సమయంలో అమ్మ ఎక్కువగా దుస్తులపై అల్లికలు చేసేవారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు తీసుకున్నా. కళాశాలలో నేర్చుకున్న అల్లికలు, కుట్టు తదితరాలను ఇంటి వద్దే ప్రాక్టీసు చేస్తున్నా. ఫలితంగా పూర్తిస్థాయిలో పట్టు లభించింది. వివిధ రకాల డిజైన్లు చేయగలుగుతున్నా.

### ఆర్థిక భరోసా లభించింది – సంపూర్ణ, రెండో ఏడాది



కర్నూలు బి.క్యాంపులోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులో రెండో ఏడాది చదువుతున్నా. ప్రస్తుత సమాజంలో ఫ్యాషన్ డిజైనింగ్‌కు ఎనలేని ప్రాధాన్యముంది. ఈ నేపథ్యంలో ఈ కోర్సు చేయాలన్న లక్ష్యంతో చేరా. కోర్సు పూర్తైన వెంటనే ఇంటి వద్ద చిన్నపాటి వ్యాపారం ప్రారంభిస్తా. కుటుంబానికి ఆర్థికంగా భరోసాగా నిలుస్తా.

అ
కర్నూలు
లోని మజి
మాలధారణ
(దీక్ష) ప్రారం
కమిషనర్ ర
యుడు కేత
గోపాల్‌రెడ్డి
అన్నదానం ప్ర

కర
న్యూస్
రించా
భరత్
కర్నూ
వీధి,
టించా
అడిగి
విద్యు
దృష్టికి
తీవ్రం
చారు.

రా



కరూ
జిల్లాలో
అండర్-
కార్యద
గంలో
కినాయ
పయాశ
యామి
ప్రత్యూ
న్నారు.
నగరం
కారి
తదిత

శనివారం వర్క్యారులో దరఖాస్తులు పోటెత్తాయి

## ప్రిన్సిపాల్‌కు ప్రశంసాపత్రం

**కర్నూలు ఎడ్యుకేషన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి):** బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్‌కు ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. శనివారం కలెక్టర్ పి.రంజిత్ బాషా చేతుల మీదుగా లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రశంసాపత్రాన్ని ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ అందుకున్నారు. విద్యారంగం, సేవా రంగం యువత నైపుణ్యాభివృద్ధికి చేసిన సేవలకు గానూ తనకు డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.



అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్

## డెరెకరకు సన్మానం

కర్నూలు ఎడ్యుకేషన్: బీ. క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్. నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎస్.వెంకటేశ్వర్లు, సీనియర్ అధ్యాపకుడు మల్లికార్జున పాల్గొన్నారు.

కర్నూలు కల్చరల్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని నిర్వహించారు. డిప్యూటీ లైబ్రేరియన్

# దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

## Lion Dr.S. Nagaswamy Naik, Principal (FAC),

**Government Vocational Jr.College, Kurnool**

## Receiving **LONDON BOOK OF WORLD RECORD**

## Certificate for Educational Services & Youth Development



Certificate Receiving from

**Sri. P.Ranjith Basha** IAS garu
Collector & District Magistrate,
Kurnool District



Certificate Receiving from

**Sri. Bindhu Madhav** IPS garu
Superintendent Of Police,
Kurnool District



Certificate Receiving from

**Sri. Bastipati Nagaraju** garu
Member of Parliament,
Kurnool

**Teaching & Non Teaching Staff and Students**



Andhra Jyothi Buildings, S.No: 1/1 & 1/2, Near Indus High School,Gooty Road, Pandipadu Grama Panchayati, KURNOOL,
3/54446. Postal: Regd. No.VJA: VJ/042/2024-26, Phones : 08518-255522,255555, Fax No. 277721, E-Mail : visknl@ yahoo.com

15/11/2024

# ఉద్యోగావకాశాలపై అవగాహన

**కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి):** బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి ఆవకాశాలపై ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ అధ్యక్షతన అవగా హన కార్యక్రమము జరిగింది. ముందు నెహ్రూ చిత్రపటానికి నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎంపాయిమెంట్ అధికారి పి. దీప్తి మాట్లాడుతూ ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు సెట్కూర్ ద్వారా ఇచ్చే శిక్షణలను పొంది, ఉద్యోగ, ఉపాధి ఆవకాశాలు పొందాలన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వీవీఎస్ కుమార్ దేశం అభివృద్ధి సాధించడానికి నెహ్రూ ప్రవేశ పెట్టిన పంచవర్ష ప్రణాళికలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లో సెక్యూ... ...ఎజ్ఞ... ...సంఖ్యను ... ...వ్వాలని ఆదేశించ...

## ఒకేషనల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

**కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి):** ప్రభుత్వ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ఎస్‌జీఎఫ్ 68వ రాష్ట్ర స్థాయి అండర్-19 ఫుట్‌బాల్, త్రోబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న ఎల్.వోసన్న ఈ నెల 23, 24 25 తేదీల్లో త్రోబాల్ పోటీలు విశాఖపట్నం నెరవాడలో జరిగిన పోటీలకు కర్నూలు జిల్లా జట్టు పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారు. పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్- 19 ఫుట్‌బాల్ పోటీల్లో డి.మనోజ్ నాయక్ ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచిచారు. వీరిని ప్రిన్సిపాల్ ఎస్.నాగస్వామి నాయక్ అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## 'కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

# ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ




ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ డా.ఎస్.నాగస్వామి నాయక్

**కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి):** స్థానిక బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిపై ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ హెచ్ఐవీ వైరస్ మనుషుల్లో చేరిన వెంటనే రోగ నిరోధక శక్తిని దెబ్బతీస్తుందని, తద్వారా జలుబు, గొంతునొప్పి, జ్వరం వంటి అంటురోగాల బారిన పడుతారని తెలిపారు. ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ కళాశాల నుంచి సీ.క్యాంపు మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రామకృష్ణ, మల్లికార్జున, సోమేష్, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలు

**- అంబేద్కర్ వర్ధంతి సభలో కలెక్టర్ రంజిత్ బాషా**

[illegible]



[illegible]

[illegible]



[illegible]

# విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : వోకేషనల్ కళాశాల విద్యార్థులు 68వ ఎస్. జి. ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 ఫుట్ బాల్, త్రో బాల్‌లో విజయం ప్రభుత్వ ఒకేష నల్ జూనియర్ కళాశాలలో మొ దటి సంవత్సరం చదువుతున్న ఎల్. వొసన్న ఈ నెల 23,24, 25 వ తేదీలలో పాల్గొన్న రాష్ట్ర స్థాయి 68వ ఎస్.జి.ఎఫ్ అండర్- 19 త్రో బాల్ పోటీలు విశాఖపట్నం జిల్లా లోని నేరవాడలో జరిగిన టోర్న మెంట్‌లో కర్నూల్ జిల్లా జట్టు ద్వితీయ స్థానం లో నిలిచింది మరియు డి. మనోజ్ నాయక్ కూడ రాష్ట్ర స్థాయి ఎస్.జి.ఫ్ అండర్ 19 ఫుట్బాల్ పోటీలకు పల్నాడు జిల్లా లోని సత్తెనపల్లి లో జరగిన టోర్నమెంట్ లో కర్నూల్ జిల్లా టీం మంచి ప్రతిభ కనబరచి మూడవ స్థానం లో నిలిచాడు. ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ఎల్ వొసన్న మరియు డి. మనోజ్ నాయక్ లు మంచి ప్రతిభ కనబరిచనందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ అభినందించి మరిన్ని విజయాలు సాధిం చాలని ఆకాక్షించారు. అధ్యాపకేతర బృందం అభినందించారు.

# వొకేషనల్ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి



**మన న్యూస్, కర్నూలు :** స్థానిక బి- క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్ మరియు కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వృత్తి విద్యా అధికారి వై. పరమేశ్వర రెడ్డి, అధ్యాపకులు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన మైన నివాళులర్పించారు.ప్రపంచ లోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని ప్రిన్సి పల్ పేర్కొన్నారు. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని డి.వి.ఈ.ఓ. వై. పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమం లో కళాశాల లెక్చరర్స్ ప్రసన్న కుమార్, విజయశేఖర్, జబీన్ అక్తర్, గిరిజారాణి, లక్ష్మి , ఉల్గోజి రావు నాన్ టీచింగ్ సిబ్బంది భాస్కర్, సత్యానందం, వాలంటీర్లు పాల్గొన్నారు.

**కర్నూలు ఎడ్యుకేషన్:** బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి జిల్లా వృత్తివిద్యా అధికారి వై.పరమేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ డా.నాగస్వామి నాయక్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



**అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీవీఈ**

ఈనాడు

కర్నూలు

శనివారం డిసెంబరు 7, 2024

7

వంశీ తదితరులు శుక్రవారం అభినందించారు.



ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నివాళి అర్పిస్తున్న డీవీఈవో పరమేశ్వరరెడ్డి, అధ్యాపకులు

# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని పలువురు నాయకులు, అధికారులు పిలుపునిచ్చారు. అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

- న్యూస్‌టుడే, కర్నూలు బృందం

పెద్దపాడులో అంబేడ్కర్ చిత్రపటానికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, పక్కన కలెక్టర్ రంజిత్ బాషా

## కళాశాల విద్యార్థులకు

# మధ్యాహ్న భోజనం

- జిల్లాలో 9,324 మందికి ప్రయోజనం



**కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి):**

ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం 2019 వరకు అమలు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేసింది. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తిరిగి మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించనున్నట్లు ప్రకటించింది. కళాశాలల్లో ప్రవేశాల సంఖ్యను పెంచేందుకు, పౌష్టికాహారం అందించేందుకు ఈ పథకం చేపడుతున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. దీంతో పేద విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వివరాలు సేకరిస్తున్న అధికారులు

జిల్లాలో 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 4 ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో 9,324 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో చదువుతున్నారు. వీరిలో 80 శాతానికి పైగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారే. కళాశాలలు దూరం కావడంతో ఇంటి నుంచి ఉదయం 7 గంటలకే బయలుదేరి కళాశాలలకు చేరుతున్నారు. చాలా గ్రామాల్లో బస్సు ప్రయాణాలు లేక ఆటోల్లో, బైకులపై వస్తున్నారు. ఆర్థిక స్థోమత లేక అర్ధాకలితో చదువుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. విద్యార్థుల సంఖ్య, వంట పాత్రలు, షెడ్లు, నిర్వాహకుల, సరుకుల తదితర వివరాలు సేకరిస్తున్నారు.

### క్యారియర్ తెచ్చుకోకపోతే ఇబ్బందే



చాలామంది గ్రామాల నుంచి కళాశాలకు వస్తున్నారు. ఉదయం 9 గంటలకే కళాశాలకు చేరుకోవాలి. బస్సు లేకపోతే సమయానికి రాలేక పోతున్నాం. ఇంటి నుంచి ఉదయం 8 గంటలకే బయలుదేరాలి. క్యారియర్ లేకపోత ఇబ్బంది పడుతున్నాం. **- చంద్రశేఖర్, సీనియర్ ఇంటర్**

### గ్రామీణ విద్యార్థులకు మేలు



జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయడం వల్ల గ్రామాల విద్యార్థులకు మేలు. కళాశాల సమీపంలో ఎలాంటి అన్న క్యాంటీన్లు లేవు. భోజనం చేయాలంటే హోటల్‌కు వెళ్లాల్సి వస్తున్నది. అంత డబ్బు పెట్టే స్థోమత లేని విద్యార్థులకు ఈ పథకం మేలు చేస్తుంది. **- కవిత, సీనియర్ ఇంటర్**

### మధ్యాహ్న భోజనంతో ప్రయోజనం



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలనుకోవడం మంచి నిర్ణయం. విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందుతుంది. పేద విద్యార్థులను పై చదువులకు ప్రోత్సహించేందుకు దోహదపడుతుంది.
**- ఎస్. నాగస్వామి నాయక్, ప్రిన్సిపాల్, వృత్తి విద్యా కళాశాల, బి.క్యాంపు, కర్నూలు.**

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్

కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు సంకల్ప్-2025 కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బీ, సీ కేటగిరీలుగా గుర్తించి గురువారం ప్రిన్సిపాల్ ఎస్.నాగస్వామి నాయక్ ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలనే ఉద్దేశంతో ఇంట ర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతిక శుక్ల ఆదేశాల మేరకు ఒకేషనల్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశామని ప్రిన్సి పాల్ తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసన్న కుమార్, విజయశేఖర్, పార్థసారధి పటేల్, లక్ష్మి, చిన్నమల్లేశ్వరుడు, ఉల్లోజిరావు, నాన్ టీచింగ్ సిబ్బంది సత్యానందం, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల బాటలో నడుద్దాం

పొట్టి [illegible]
చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న
గ్రంథాలయ ఉద్యోగులు



పొట్టి శ్రీరాములు విగ్రహానికి
నివాళి అర్పిస్తున్న
జనసైనికులు

పొట్టి శ్రీరాములు
చిత్రపటానికి నివాళి
అర్పిస్తున్న అధ్యాపకులు





పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ హుసేన్‌పీరా

దేశంలో విలీనం కావడానికి నిరాకరించిన హైదరాబాద్, జునాగడ్ లాంటి సంస్థానాధీశులను సైనిక చర్యతో మట్టి కరిపించి దేశంలో విలీనం చేసని ఘనత పటేల్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో షేక్ ఖాజా హుస్సేన్, ఎన్‌సీ బజారన్న, సత్యనారాయణ గుప్త, మల్లేశ్వరీ, శ్రీలత, సత్యరాజు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు ఎడ్యుకేషన్:** స్థానిక బీ క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డి.మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఆదివారం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మల్లికార్జునరావు, నైస్ కంప్యూటర్ అధినేత డా.రాయపాటి శ్రీనివాసులు, సీనియర్ అధ్యాపకులతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణ చేసుకుని అమరజీవిగా పేరొందిన మహనీయుడు అన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ప్రసన్నకుమార్, రామకృష్ణ, సోమేష్, లక్ష్మి, మల్లేశ్వరుడు, ఉల్లోజిరావు, స్వప్న, బాలు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

**కర్నూలు న్యూసిటీ:** పొట్టి శ్రీరాములు 72వ

14/12/2024.

# ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్‌కు జాతీయ అవార్డు



అవార్డును అందుకుంటున్న ప్రిన్సిపాల్ డా.నాగస్వామి నాయక్

**కర్నూలు ఎడ్యుకేషన్, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి):** కర్నూలు బీ. క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న ప్రిన్సిపాల్ డా.ఎస్. నాగస్వామి నాయక్ విశ్వేశ్వరయ్య జాతీయ ఉత్తమ ఇంజనీర్ అవార్డు-2024ను అందుకున్నారు. రాష్ట్రంలోని భీమా ప్రాజెక్టు, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయల్ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను విశ్వేశ్వరయ్య జాతీయ ఉత్తమ ఇంజనీర్ అవార్డుకు ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ ఎంపికయ్యారు. ఈ నెల 15న ఢిల్లీలోని లోధీ రోడ్డులోని ఆంధ్ర అసోసియేషన్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో కార్యక్రమంలో అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్‌ను అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు అభినందించారు.

05/01/2025

# 475 కళాశాలల్లో మధ్యాహ్న భోజనం

**● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్**



మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**కర్నూలు ఎడ్యుకేషన్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న 1,48,149 మంది విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తూ ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి విజయానంద్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కార్యక్రమాన్ని విజయానంద్, కలెక్టర్ రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.28 కోట్లను, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి రూ.86 కోట్లను ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఖర్చు చేయనుందని అన్నారు. మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. కళాశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా మేధాశక్తి, శారీరక బలంతోపాటు మానసిక వికాసం కలిగే అవకాశం ఉందన్నారు. కర్నూలు జిల్లాలోని 23 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న 8,679 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందనున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో ఒకే రకమైన మెనూ కాకుండా రోజుకోవిధంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. దేశం, రాష్ట్రం గర్వించేలా మంచి పౌరులుగా, మేధావులుగా అన్ని రంగాల్లో విశేష ప్రతిభ చూపించి కళాశాలలకు మంచి పేరు తీసుకు రావాలని విజయానంద్ విద్యార్థులను ఆశీర్వదించారు. కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలోని కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ద్వారా మరింత పురోగతి సాధిస్తారని తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, కలెక్టర్ రంజిత్ బాషా విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామ్యూల్ పాల్, డీఎస్పీ మహబూబ్ బాషా, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, కల్లూరుల తహసీల్దార్ ఆంజనేయులు, కర్నూలు అర్బన్ తహసీల్దార్ వెంకటలక్ష్మి, డీవీఈవో పరమేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్స్ సరళాదేవి, నాగస్వామి నాయక్, డీఈవో ఏడీ-1 ఏ.శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న విజయానంద్, కలెక్టర్ రంజిత్ బాషా

# 8,678 students to benefit from mid-day meal scheme

**The Hindu Bureau**
KURNOOL

Andhra Pradesh Chief Secretary K. Vijayanand said that more than 1.48 lakh students of 475 government junior colleges will be provided nutritious food under the 'Dokka Sitamma Mid-Day Meal' scheme.

The Chief Secretary on Saturday launched the mid-day meals for intermediate students and had lunch with the students of Government Junior College, at B Camp in Kurnool. He expressed his happiness in being a part of the scheme.



Chief Secretary K. Vijayanand and Kurnool district Collector P. Ranjit Basha having lunch with the students of Government Junior College, at B Camp in Kurnool on Saturday. U. SUBRAMANYAM

Mr. Vijayanand said that the government would spend ₹28 crore on the scheme in the 2025-26 fiscal, while ₹86 crore in the next financial year. By providing nutritious food, students will become mentally and physically strong and perform well in their academics, he added.

**Boiled eggs, ragi malt, chikkis and other nutritious food will be served to students, says Chief Secretary**

Meanwhile, in Kurnool district, 8,678 students of 23 government junior colleges will benefit from the scheme.

He said that out of the 475 junior colleges in which the scheme will be implemented, 398 are already serving mid-day meals. Mr. Vijayanand said that the menu for the mid-day meal will be different every day.

Boiled eggs, ragi malt, chikkis and other nutritious food will be served to ensure that the students get necessary protein, fibre and carbohydrates.

District Collector P. Ranjit Basha, Joint Collector Dr. B. Navya, Adoni Sub-Collector Mourya Bharadwaj and others, also had lunch with the students. The Chief Secretary later interacted with the students and asked them about the quality of food being served, and whether the teachers were taking classes regularly.

ఈనాడు
కర్నూలు
ఆదివారం జనవరి 5, 2025




# కళాశాల విద్యార్థులకు ప్రత్యేక మెనూ

ఈనాడు, కర్నూలు : విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. కర్నూలు బీక్యాంపులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థుల ఎదుగుదలకు ఉపయుక్తంగా ఉండేలా.. సమతుల ఆహారం అందేలా.. ప్రతి రోజూ ప్రత్యేకంగా ఉండేలా మెనూ రూపొందించామని, వారంలో ఐదు రోజులు గుడ్డు అందిస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జేసీ నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సహాయ కలెక్టర్ చల్లా కల్యాణి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



విద్యార్థులు, జిల్లా అధికారులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

# ఘనంగా కేవీఆర్ కళాశాల వార్షికోత్సవం

**కర్నూలు ఎడ్యుకేషన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** కేవీఆర్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలు ప్రిన్సిపాల్ జి.లాలెప్ప అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ బస్తిపాటి నాగరాజు హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులంతా పేద పిల్లలే అని వారి కష్టాలు తనకు తెలుసునని వివరించారు. అదనపు గదుల నిర్మాణానికి తన ఎంపీ నిధుల నుంచి రూ.10లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీవీఈవో పరమేశ్వరరెడ్డి, ఆర్ఐవో గురువయ్యశెట్టి, విద్యాపరిరక్షణ కమిటీ చైర్మన్ మాధవనాయుడు రిటైర్డు ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, చెన్నయ్య, ప్రిన్సిపాల్ సుంకన్న, సరళాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఒకేషనల్ జూనియర్ కాలేజీలో..** బీ క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం వార్షికోత్సవం ప్రిన్సిపాల్ నాగ స్వామి నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు ఇం టర్ విద్యే కీలకమని, ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు. కళాశాలలో మూడు తరగతుల గదుల నిర్మాణానికి పది కంప్యూటర్లను ఎంపీ నిధుల నుంచి మంజూరు చేస్తానని వివరించారు. డీఎస్పీ మహబూబ్ బాషా, విశ్రాంత అధ్యాపకులు డీవీ మాధవరావు, సుజాత ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గాయత్రీ సేవా సమితి గౌరవాధ్యక్షులు పీఎస్ విజయ కుమార్, రిటైర్డు ప్రిన్సిపాల్ కొట్టె చెన్నయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

# గర్భిణీలకు ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం : డా.అనుపమ శశిధర్ రెడ్డి



విశాలాంధ్ర - కర్నూలు : గర్భిణీ స్త్రీల లో ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం అని డా.అనుపమ శశిధర్ రెడ్డి అన్నారు. మంగళ వారం డా.అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన ఆర్యజనని ట్రస్ట్, రామకృష్ణ సేవా సమితి సహకారముతో నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో డా.అనుపమ శశిధర్ రెడ్డి, చైర్మన్ ఆర్య జనని ట్రస్ట్, మాధవి యోగా నిపుణురాలు నిహారిక ,న్యూట్రీషియన్ దశరథ్ ముఖ్య ప్రచారకుడు పాల్గొన్నారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఆర్యా జనని ముఖ్య ఉద్దేశం స్త్రీలలో ముఖ్యంగా గర్భిణీ స్త్రీల లో ఆధ్యాత్మిక చింతనతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం వారికి అందించడం ద్వారా పుట్టబోయే శిశు వులు ఆరోగ్యవంతమైన, మంచి సంస్కారం కలిగిన సంతానము కలుగుతారన్నారు. యోగా నిపుణురాలు మాధవి చిన్న చిన్న యోగాసనాలు వేసి చూపించడమే గాక వచ్చిన మహిళలతో వేసి చూపించారు. ఈ కార్యక్రమానికి 350 మందికి పైగా అంగన్వాడీ కార్యకర్తలు, విశ్వభారతి హాస్పిటల్ నర్సింగ్ విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అందరికీ న్యూట్రిషన్ ప్యాకెట్లు అందజేయ డమైనది. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ముఖ్య భూమిక నిర్వహించిన కర్నూలు రామకృష్ణ సేవా సమితి సభ్యులు డాక్టర్ శరత్ చంద్ర, హుస్సేన్ ఫిరాస్,లక్ష్మరం సుధాకర్ ,డాక్టర్ లక్ష్మీ నారాయణ రెడ్డి, డాక్టర్ నాగ స్వామి నాయక్, రాఘవరెడ్డి, రమేష్ రెడ్డి రామకృష్ణ సేవా సమితి పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## మాతా శిశు మరణాలు నివారించాలి

# కదం తొక్కిన ఉత్సాహం

- ఉత్సాహంగా యువజనోత్సవం
- అలరించిన సాంస్కృతిక పోటీలు
- ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



సాంస్కృతిక పోటీల్లో భాగంగా నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

కర్నూలు (హాస్పిటల్): జిల్లా స్థాయి యువజనోత్సవాలు/సాంస్కృతిక పోటీలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లా యువజన సంక్షేమ శాఖ/సెట్కూరు ఆధ్వర్యంలో గురువారం స్థానిక బి.క్యాంపులోని సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఈ పోటీలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ వీవీఎస్. కుమార్ హాజరై మాట్లాడారు. యువతలో దాగి ఉన్న పోటీతత్వం, వివిధ అభిరుచులు, కళలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా వెలుగులోకి వస్తాయని తెలిపారు. సెట్కూరు ఇన్‌చార్జ్ సీఈఓ వి.దీప్తి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతలను రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి మొదటిస్థానంలో నిలిచిన విజేతలను జాతీయ స్థాయికి పంపిస్తామన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చాటారు. డిస్ట్రిక్ట్ సైన్స్ కౌన్సిల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజి కింద ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో దాదాపు 52 ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు తమ ఆవిష్కరణలు ప్రదర్శించారు. విజేతలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, పాల్గొన్న కళాకారులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సెట్కూరు రిటైర్డ్ సీఈఓ పీవీ. రమణ, జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పి. సోమశివారెడ్డి, ప్రభుత్వ వొకేషనల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ నాగస్వామి నాయక్, సిల్వర్‌జూబ్లీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టీఆర్ ప్రసాద్‌రెడ్డి, కళాశాల తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ ఎం. షామీదాబేగం, కథారచయిత డాక్టర్ ఎం. హరికిషన్ పాల్గొన్నారు.

## పోటీలో విజేతల వివరాలు

వక్తృత్వ పోటీలో.. 1. ఎం. పవిత్ర, 2. ఎస్‌పీ. నజియా, 3. డి. వసంత దీపిక, కన్సోలేషన్ నూర్జాహాన్

శాస్త్రీయ నృత్యం(గ్రూపు)లో.. 1. మల్లిక గ్రూపు, 2. ఎన్. శిరీష గ్రూపు, 3. గాయత్రి గ్రూపు

పెయింటింగ్‌లో.. 1. మంజుశ్రీ, 2. సయ్యద్ సహిస్తా పాలక్, 3. జి. స్వరూప


శాస్త్రీయ గీతం(గ్రూపు)లో.. 1. కీర్తన గ్రూపు-ఏపీఎస్‌డబ్ల్యూఆర్ కాలేజి, డీడీ పాడు, 2. వై. వేదవతి గ్రూపు-గవర్నమెంట్ హైస్కూల్, బి.క్యాంపు, కర్నూలు, 3. స్పందన గ్రూపు-సెయింట్ జోసఫ్ కాలేజి ఫర్ గర్ల్స్, కర్నూలు

పోయిట్రీ రైటింగ్‌లో.. 2. ఎం. పవిత్ర (జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజి), 2. ఎస్. భాజా(సిల్వర్‌జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల), 3. డి. శ్రీచరిత(ఎస్‌టీబీసీ డిగ్రీ కళాశాల)

స్టోరీ రైటింగ్‌లో.. 1. టి. ఉషారాణి (కేవీఆర్ డిగ్రీ కళాశాల), 2. కె. సుమయ అఫ్రీన్ (రవీంద్ర విద్యానికేతన్), 3. రుక్సానా అన్సారి(హాజీరా డిగ్రీ కాలేజి)

డెమాటిక్ కాంపిటీషన్ ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీలో... 1. ఎం. రిషితశ్రీ (రవీంద్ర స్కూల్), 2. జి. వైష్ణవి (కేజీబీవీ స్కూల్), 3. షేక్ జునైద్ (కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజి)

శాస్త్రీయ నృత్యం(సోలో)లో.. 1. బి. దరణి, 2. ఏ. మల్లిక, 3. ఎస్. లిఖిత



వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముఖ్య అతిథులు



యువజనోత్సవ పోటీలకు హాజరైన విద్యార్థినీవిద్యార్థులు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కర్నూలు ఆర్డీఓగా కిడారి సందీప్‌కుమా...

పారామెడికల్ కో...

దరఖాస్తుల ఆహ్వా...

హాస్టళ్లలో బ...


శ్రీ M.V. సత్యనారాయణ IAS.
CIE., A.P., హైదరాబాద్ వారి కరస్పర్శతో ప్రారంభం.
GOVERNMENT VOCATIONAL
R COLLEGE
B.CAMP, KURN
ESTD: 2008
SERV
HEME
60000
30000







OJT-MEETING AT TOWN MODAL Jr. College
KURNOOL



# CERTIFICATE

OF WORLD RECORD

This certificate is proudly presented to

**Lion Dr. Dr. SUGGALI NAGASWAMY NAIK Garu**
**Principal**

**EDUCATIONAL SERVICES, YOUTH DEVELOPMENT**

**Govt. Vocational Junior college. B. Camp, kurnool.**

With A New Spirit Of Heading A Bright horizon , It Is appreciated That You Have Created EDUCATIONAL SERVICES, YOUTH DEVLOPMENT. The Firmament Of India On Well On Inspiration For Human Race by Dint Of The Brunt Of Your Record. Now With A Load Of Enthusiasm Wish You From The Deepest Corner Of Hearts From The Green Field Of London Book Of World Records So that You Would Enjoy The World Being A Print Of Seat For All.

LONDON BOOK OF WORLD RECORD.

Certification No : LBOWRE40103631 24/09/2024



Dr. Avinash D. Sakunde
International Chairman
India

Ivan Gacina
Dr. Ivan Gacina
European Union Head
Republic of croatia

LONDON BOOK OF WORLD RECORDS

https://www.londonbookofworldrecords.co.uk

www.londonbookofworldrecords.co.uk 7020349073

©THIS CERTIFICATE MUST NOT REPRODUCED PRIOR WRITTEN PERMISSION OF THE FOREVER LONDON BOOK OF WORLD RECORDS

# Integrity Pledge

I believe that corruption has been one of the major obstacles to economic, political and social progress of our country. I believe that all stakeholders such as Government, citizens and private sector need to work together to eradicate corruption.I realize that every citizen should be vigilant and commit to highest standards of honesty and integrity at all times and support the fight against corruption.

I, therefore, pledge:


- To follow probity and rule of law in all walks of life;
- To neither take nor offer bribe;
- To perform all tasks in an honest and transparent manner;
- To act in public interest;
- To lead by example exhibiting integrity in personal behaviour;
- To report any incident of corruption to the appropriate agency.

*ANDHRA PRADESH, 8th Nov 2022*

9345666858

Dr. S. Nagaswamy Naik

CENTRAL VIGILANCE COMMISSION



Ideas For The Vision

# SWARNA ANDHRA @ 2047

*Certificate of Participation*

*is awarded to*

**Dr. S. NAGASWAMY NAIK**

for contributing valuable ideas towards realizing the vision of

## Swarna Andhra by 2047

**Sri Nara Chandrababu Naidu**

**Chief Minister of Andhra Pradesh**

## ...మాట్లాడండి : టీడీపీ నాయకులు


[illegible]

## ...లు అందజేసిన : యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్



[illegible]

## అవార్డు గ్రహీతకు సన్మానం



[illegible]

## పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ



[illegible]

ప్రజలు ఇష్టానుసారంగా ఇండ్లు నిర్మించుకోవడం వల్ల గ్రామంలో సమస్యలు తలెత్తుతున్నాయని, అలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే తప్పనిసరిగా పంచాయతీ అనుమతి పొందాలని విజ్ఞప్తి చేశారు.

## స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్ర ప్రగతికి మార్గదర్శకమైన స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ అవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షులు కార్యక్రమం ఇంద్రగాంధీ స్టేడియం, విజయవాడలో జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను సంపన్నమైన, ఆరోగ్యావంతమైన, సంతోషకరమైన ఆంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంనకు రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ విద్యా శాఖ మంత్రి, ఫైనాన్స్ శాఖ మంత్రి, ఇతర మంత్రి వర్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కర్నూల్ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా గవర్నమెంట్ ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్, స్టాఫ్ పాల్గొని స్వర్ణ ఆంధ్ర ఏ2047 ఎనిమిది సూత్రాల ప్రతిజ్ఞ చేసినారు.

## క్షయ, పెరాలసిస్ వ్యాధులకు వైద్య సేవలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : ప్రభుత్వ వైద్యశాలలో క్షయ వ్యాధికి, పైరాలసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని నంద్యాల జిల్లా డిప్యూటీ డిఎం అండ్ డిహెచ్ఓ శారదాబాయి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చేయవ్యాధిగ్రస్తులకు ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి శిరివెళ్ల ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ ముఖేష్ కుమార్, డాక్టర్ దివ్య లను అడిగి తెలుసుకున్నారు. క్షయ వ్యాధికి క్రమం తప్పకుండా మందులు వాడితే 100% నయం అవుతుందన్నారు. రక్తము మరియు గల్లపరిక్ష

చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఓబన్న వీరోచితంగా పోరాడారన్నారు. సమాజ హితం కోసం వడ్డే ఓబన్న చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ వేడుకలలో అధిక సంఖ్యలో వడ్డెర సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, డీఎస్పీ మహబూబ్ బాష, అధ్యాపకులు వడ్డే ఓబన్న చిత్ర పటానికి పూల మాల వేసి ఘనమైన నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ ప్రసన్న కుమార్, విజయశేఖర్, మల్లికార్జున, జబీన్ అక్తర్, గిరిజారాణి, లక్ష్మి, ఉల్లోజి రావు, నాన్ టీచింగ్ సిబ్బంది భాస్కర్, సత్యానందం, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

# వొకేషనల్ కళాశాలలో వడ్డే ఓబన్న జయంతి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట

నగరంలోని బి- క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ అధ్యక్షత న జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, డిఎస్పి మహబూబ్ బాష , అధ్యాపకులు వడ్డే ఓబన్న చిత్ర పటానికి పూల మాల వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తెలుగు నాట తొలి సారి సవాలు చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు ఓబన్నఅని పేర్కొన్నారు. జీవితం లోను , పోరాటంలోను , మరణం లోనూ స్నేహితుని వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న అని పేర్కొన్నారు. తెల్లదొరలు అప్పట్లో గ్రామ రక్షకుల జీతాలను రద్దు చేశారని, రైతులపై అధిక పన్నులు విధించారన్నారు. దీనికి వ్యతిరేకంగా నిర్వహించిన ఉద్యమంలో పోరాడి వీరమరణం పొందిన సమరయోధుడు వడ్డే ఓబన్న అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ ప్రసన్న కుమార్, విజయశేఖర్, మల్లికార్జున జబీన్అక్తర్, గిరిజారాణి, లక్ష్మి , ఉల్గోజిరావు నాన్ టీచింగ్ సిబ్బంది భాస్కర్, సత్యానందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

కొనియాడారు. మృతుని కుటుంబానికి డీలర్ గా ఎంపిక చేయాలని చేసారు. మృతుని కుమారుడు వెంకటేష్ నాయక్ సీబిగా అనంతపు రంలో విధులు నిర్వహిస్తున్నారు.

# ఘనంగా యోగి వేమన జయంతి



విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : స్థానిక బి-క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ఆదివారం నాడు ప్రజాకవి యోగి వేమన జయంతి సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్ అధ్యాపకులు వేమన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. వేమన ప్రజాకవి.సంఘ సంస్కర్త అని, పామరులకు కూడా బాగా అర్థం అయ్యే భాషలో పద్యాలను చెప్పి ప్రజలను మెప్పించిన తాత్విక వేత్త అని, "విశ్వదాభి రామ వినుర వేమ" అనే పద్యాలతో తెలుగు వారి మదిలో నిలచిన చిరస్మరణీయుడు యోగి వేమన అని ప్రిన్సి పల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, సోమేశ్ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

హ్మాకుమార్, అథ్లెటిక్స్ కోచ్ హారిక పాల్గొన్నారు.

ఆర్‌యూ వీసీ ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్

# ఘనంగా లూయిూ బ్రెయిలీ జయంతి

కర్నూలు (టౌన్): జాతీయ అంధు సమాఖ్యా ఆధ్వ ర్యంలో బి.క్యాంపులో లూయిూ బ్రెయిలీ జయంతి వేడు కలు శనివారం ఘనంగా నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు మహేంద్రకుమార్, కార్యదర్శి వెంకటక్రిష్ణుడు పాల్గొని లూయిస్ బ్రెయిలీ చిత్ర పటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని సమాఖ్య అంధ సభ్యులు 31 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు పుష్పరాజ్, విశ్వనాథ్ రెడ్డి, మహే శ్వర రెడ్డి, మరియమ్మ పాల్గొన్నారు.



రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు మహేంద్రకుమార్


- సంక్రాంతి - కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానంద



విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : స్థానిక బి.క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ఆదివారం నాడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ యస్.నాగస్వామి నాయక్ అధ్యాపకులు వివేకా నంద చిత్ర పటానికి పూల మాల వేసి ఘనమైన నివాళులర్పించారు. యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ఔన్నత్యాన్ని విశ్వ వ్యాప్తం చేసిన చైతన్య మూర్తి, భారత దేశ సంస్కృతి మరియు సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని, వారి యొక్క ఆశయాల సాధనకు నేటి యువత కృషి చేయాలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మల్లికార్జున, సి.సి.ఓ.తిప్పన్న, జూనియర్ అసిస్టెంట్ యస్.వెంకట రాముడు,నాగిరెడ్డి, మంగయ్య విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# యువకులు శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలి



విశాలాంధ్ర - ఆదోని : యువకుల్లో ఉండే శక్తి సామర్థ్యాలను మేజర్స్ చాటిచెప్పిన మహానుభావుడు ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకనందుడు అని యువ సంకల్పం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, న్యాయవాది వీరేష్ అన్నారు. ఆదివారం స్థానిక రెవిన్యూ భవన్లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు విజయభాస్కర్ రెడ్డి, నెట్టికంటయ్య, యువ సంకల్పం సభ్యులు ఈరప్ప, వీరేష్ , కళ్యాణ్, వెంకటేశ్వర్లు, రఘు తదితరులు పాల్గొన్నారు.

19/01/2025.


# కర్నూలు

• కర్నూలు • ప్రాణ్యం


# వృత్తి విద్య.. ఉపాధికి బాట

## ☛ వివిధ కోర్సులపై విద్యార్థుల ఆసక్తి



వైద్య పరీక్షలకు సంబంధించి శిక్షణ

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ప్రస్తుత సమాజంలో యువత జీవితంలో త్వరితగతిన స్థిరపడాలన్న ఉద్దేశంతో వృత్తి విద్య వైపు దృష్టి సారిస్తోంది. విద్యార్థినులు సైతం ఒక పక్క చదువుకోవడంతోపాటు ఆర్థికంగా రాణించే ఉద్దేశంతో వృత్తి విద్య కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. తమకు ఇష్టమైన అంశాలపై దృష్టి పెట్టి పూర్తిస్థాయిలో పట్టు సాధిస్తున్నారు.

కర్నూలు బి.క్యాంపులోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుకు ప్రత్యేక ఆదరణ లభిస్తోంది. ఈ కోర్సు పూర్తి చేసిన ఎందరో విద్యార్థినులు చిన్న వయస్సులోనే వ్యాపారాలు ప్రారంభించి కుటుంబానికి ఆర్థికంగా తోడుగా నిలుస్తున్నారు. ఫ్యాషన్ డిజైన్‌తోపాటు అల్లికలు, కుట్టు యంత్రంలో శిక్షణ సైతం ఇస్తున్నారు. కర్నూలు నగరంలో కొండారెడ్డి బురుజు వద్దనున్న ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలోనూ వృత్తి విద్య కోర్సు అందుబాటులో ఉంది. ఫ్యాషన్ డిజైన్‌లో ప్రావీణ్యమున్న ఇద్దరు అధ్యాపకులు బోధన చేస్తున్నారు. పాఠాలు చెప్పడంతోపాటు ప్రయోగాలు చేయిస్తూ వారికి అవగాహన కల్పిస్తున్నారు.

☛ కర్నూలులోని ఒకేషనల్ కళాశాలలో మొదటి ఏడాది 245, రెండో ఏడాది 222 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ టౌన్ మోడల్ కళాశాలలో వృత్తి విద్య కోర్సుల్లో మొదటి ఏడాది 52, రెండో ఏడాది 48 మంది విద్యార్థులు ఉన్నారు.

### అందుబాటులో ఉన్న కోర్సులివే..

కర్నూలు బీక్యాంపులోని ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలో అకౌంటెన్సీ అండ్ ట్యాక్సేషన్, ఆఫీస్ అసిస్టెంట్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ టెక్నాలజీ, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇవికాక డ్రోన్ టెక్నాలజీ టెక్నీషియన్, సోలార్ టెక్నాలజీ టెక్నీషియన్, ప్లాస్టిక్ టెక్నాలజీ టెక్నీషియన్ కోర్సులు ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి నివేదించారు.

### సులభ పద్ధతిలో విద్యాబోధన



**- షణ్ముఖి, మొదటి ఏడాది**

నేను నగరంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మొదటి ఏడాది ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సు చదువుతున్నా. గతంలో నా స్నేహితులు ఇక్కడ చదువుకున్నారు. వారి వద్ద సమాచారం తెలుసుకుని ఉపయుక్తమైన కోర్సులో చేరా. ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సు తీసుకున్నా. అధ్యాపకులు సైతం పాఠాలను చక్కగా అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నారు.

### ఎంతో ఉపయోగకరం



**- జయరాజ్, రెండో ఏడాది**

ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యలో కోర్సులో చేరా. మంచి ఉత్తీర్ణత సాధిస్తే స్థానికంగానే ఉపాధి లభిస్తుందన్న ఉద్దేశంతో కోర్సు తీసుకున్నా. ఇందులో పూర్తిస్థాయిలో ప్రావీణ్యం సంపాదిస్తా. ఉపాధి సాధించడంతోపాటు దూర విద్య కింద ఉన్నత విద్య పూర్తి చేస్తా.